కూర్చున్న తర్వాత నాకు ఎదురుగా వున్న బాబు మీద దృష్టి పడింది. బనీను. మోకాళ్ళ వరకూ చిన్న పంచె. నూనెలేని వెంట్రుకలు. ఆకలిగా వున్నాడేమో ఆవు రావురుమంటూ తింటున్నాడు.

నేను పూరీలు తిని అన్నం కొరకు వెయిట్ చేసున్నాను. నాకు అన్నం వేసి వెళ్ళిపోతుండగా, ఆ బాబు అన్నాడు "నాకూ కొంచెం అన్నం వేయి"

"నీది ప్లేట్ మీల్స్. అన్నం దొరుకదు" అనేసి వెళ్ళిపోయాడు.

ప్లేట్ మీల్స్ రెండు రూపాయలు. అర చెయ్యిలా వుండే ప్లేట్ నిండా రెండు రూపాయలకు అన్నం పెడతారు.

ఇంకెవరికో అన్నం వేయటానికి సప్లయర్ వచ్చాడు. బాబు అలాగే కూర్చుని వున్నాడు. సప్లయర్ రాగానే బాబు మళ్ళీ అన్నాడు "నాకు కడుపు నిండలేదు. అన్నం వేయి."

ఆ మాటలో రిక్వెస్టు లేదు. పైసలిచ్చానన్నే ధీమా వుంది. ఆకలి నిజాయితీ వుంది.

మళ్ళీ అన్నాడు సప్లయర్. "రెండు రూపాయలకు అంతే అన్నం దొరుకుతుంది."

బక్కగావున్న ఆ బాబు రివ్వున కుర్చీ నుండి లేచి అన్నంచేతిని అలా అలా త్రిప్పుతూ "రెండు రూపాయలకు ఇంతే అన్నం దొరుకుతుందా? మావూళ్ళో, మా ఇంట్లో అయితే రెండురూపాయల బియ్యం నాలుగుపూటలు తినేవాడ్ని." అరిచినంత పనిచేశాడు.

"ఎప్పుడూ హోటల్‌కు వచ్చినట్టుగాలేదే వీడు"- అన్నాడు నా పక్కన భోంచేస్తున్న వ్యక్తి.

"వాడూ వీడూ అనకు. నీ జీతగాడ్ని కాదు. నాకు హోటల్‌కు రావల్సిన పని పడ లేదు. విత్తనాలు కొనుక్కోవాలని వచ్చాను. ఆకలేస్తే హోటల్‌కు వచ్చాను. మీకు కడుపు నిండింది. మీరు అలాగే మాట్లాడతారు, నాకు కడుపునిండలేదు. అది కాదు కానీ నాకు తెలిసే అడుగుతున్నాను? రెండురూపాయలకు దోసెడుఅన్నమేనా?" అంటూ వెళ్ళి చెయ్యి కడుక్కో బోతుండగా— నేనన్నాను "రెండు రూపాయలు నేనిస్తాను. ఇంకో ప్లేట్ అన్నం తీసుకో."

"నేనంటున్నది అదికాదు బాబూ. చదువుకున్నోళ్ళు మీకు ఏమర్థమైతుందో ఏమో? రెండు రూపాయల అన్నముందా ఇది? - నాలుగు పూటలు తినేవాడ్ని. నా రెండూ నష్టమయ్యాయి. నీ రెండూ నష్టమెందుకూ?" అంటూ చెయ్యి కడుక్కొన్నాడు. ●



# చివరికి మిగిలింది

డా॥ వి.వి. సత్యనారాయణ

గోవిందం అరవిందంలా ఉంటాడు. మంచి చదువుంది. అంతకు మించిన ఉద్యోగముంది. లక్షాధికారి కాని, ఇంకా పెళ్ళికాలేదు.

సాయంత్రం ఆరున్నరవుతోంది. నేనూ పానకాలూ, హనుమంతూ క్లబ్బులో కూర్చున్నాం. వాడింకా రాలేదు.

వాడ్నెలాగైనా ఓ యింటివాడ్ని చేసెయ్యాలని గట్టిగా నిర్ణయించుకుని, ఆ నిర్ణయాన్ని వాడిచెవిలో వెయ్యాలని ఆత్రంగా ఎదురు చూస్తున్నాం.

ఏడవుతోందనగానే వాడు "హలో" అంటూ వచ్చాడు.

"ఏరా ఇంత ఆలస్యం! పెళ్ళి చూపులేనా?" అని అడిగాను.

"కరెక్ట్!" అన్నాడు ఓ రాత్‌మన్స్ నోట్లో పెట్టి, రాన్సన్ గాస్ లైటర్‌తో వెలిగిస్తూ.

"నచ్చలేదు కదూ?" అడిగేడు హనుమంతు.

"కరెక్ట్!"

"ఏం, బాగులేదా?" పానకాలు అడిగాడు.

"అఫ్‌కోర్సు.... బ్యూటిఫుల్ గాల్. బట్... నాకు కనీసం ఐదూ నాలుగుండాలి కదా!"

"సరే! మేమంతా ఓ నిర్ణయాని కొచ్చేం యివ్వాళ. విను. నీతోటి వాళ్ళం మేమంతా పెళ్ళిళ్ళు చేసుకుని ముగ్గురేసిని కనేసి స్టాప్ చేసి సంసారాన్నీదలేక ఛస్తున్నాం. నువ్వు చేసుకోకుండా తమాషా చూస్తున్నావు. ఓ నెల్రోజుల్లో పెళ్ళి చేసుకోకపోతే నీముఖం చూపించకు. ఇది వార్నింగనుకో" అన్నాడు పానకాలు.

"నేనేం చెయ్యను. ఓ పాతిక దాకా చూశాను. పొడవుగా ఉంటే రంగుండదు. రంగూ, పొడుగూ వుంటే తగిన ఒళ్ళుండదు. ఒళ్ళు ప్రొపోర్షనేట్‌గా వుంటే అందం వుండదు. అందం వుంటే ఒహాటే లావు, లేదా సన్నం! నాకు చూసే ఓపిక పోయింది." వాడు కుర్చీలో చేరబడిపోయేడు ఇంకో రాత్‌మన్స్ నోట్లో పెట్టుకుంటూ.

"సరె! నీ బదులు మేం చూస్తాం. ఇష్టమేనా?

"ఓకే. స్పెసిఫికేషన్స్ తెలుసుకదా? మా నాన్నకి డబ్బు కావాలి. మా అమ్మకి వంటా వార్పూ కావాలి. మరి నాకు.... అతి చక్కనిది, మరీ లావు, మరీ సన్నం కాకుండా ఐదడుగుల నాలుగంగుళాలకి తక్కువ కాకుండా ఉండాలి. అన్నట్టు మరిచిపోయేను.... గ్రాడ్యుయేట్ అయ్యుండాలి. మా మావయ్యతోవెళ్ళి చూడండి నచ్చితే నేను చూస్తాను."

"ఏరా శాస్త్రీ! నువ్వు చూస్తావా?" పానకాలు నావేపు చూశాడు.

"మా ఆవిడకి తుమ్మితే అనుమానం. నా కోసం కాదులేవే అన్నా నమ్మి చావదు" అన్నాను.

"నువ్వురా హనుమంతూ?"

"నా కళ్ళకంతా బాగానే కనిపిస్తారు."

**Join your children in**

**CRWELL SCHOOL**

**English Medium**

For efficient coaching and individual attention
for
the entrance test - Sainik School, KORUKONDA.
Also
From Pre- Kg to 7th Std

**PRINCIPAL.**



### శిరోభారం

ఎలిజబెత్ త్రోమోర్టాన్‌తో సర్ వాల్టర్‌రాలీ వివాహం చరిత్రలో ఒక పెద్ద ప్రేమాయణం. స్పెయిన్ రాజు అభిమానిగా భావించి జేమ్సు రాజు సర్ వాల్టర్ రాలీని ఉరి తీయించాడు. ఎలిజబెత్‌రాలీ తన మిగతా 29 ఏళ్ళ వైధవ్య జీవితాన్నీ కూడా ఆయన తలను చేతపట్టుకునే గడిపింది. ఆ తర్వాత వారి కుమారుడు కార్యూ రాలీ కూడా తల్లినే అనుసరించి ఆమరణాంతం తండ్రి తలను అంటిపెట్టుకుని ఉన్నాడు. అతడు 1666 లో మరణించాడు.

"అయితే తక్షణం కళ్ళు తనిఖీ చేయించుకో. సరే ! నేనే చూస్తాను" అన్నాడు పానకాలు.

"గుర్తుందిరా నే చెప్పింది ? చూడగానే కళ్ళు జిగ్‌మని మూర్ఛపోయేలావుండాలి" అన్నాడు గోవిందం.

పానకాలు తల ఊపేడు.

* * *

వారం రోజుల్లో పానకాలు గోవిందాన్ని పెళ్ళి చూపులకి తీసుకెళ్ళేడు. ఆ అమ్మాయి నడుస్తూ వస్తుంటే గోవిందం చుట్టుకుపోయేట్ట. తల దించుకు కూర్చుంటే ఆ ముగ్ధ మోహనాకారానికి గుండెల్లో ఏదో వికారంతో బాధపడిపోయేట్ట. ఆ అమ్మాయినో సారి తలెత్తమని చెప్పిస్తే తలెత్తి ఓరగా అరమోడ్పు కళ్ళతో క్షణం చూసి అంతలో అందంగా సిగ్గుపడిపోయిందిట. ఆ చూపు గుండెల్లో నుండి దూసుకుపోగానే చప్పున "మిదే ఆలస్యం" అన్నాట్ట గోవిందం !

* * *

నెలరోజుల తర్వాత —

ముందురోజు జరిగిన మొదటిరాత్రి ముచ్చట్లు చెప్పేందుకు ఎప్పుడొస్తాడా అని గోవిందంకోసం ఎదురు చూస్తూ కూర్చున్నాం క్లబ్బులో.

"ఒరేయ్ పానకాలూ ! ఎక్కడ్రా.... ఏకాలికాకాలు విరిచేస్తా(్)నా గాడిదా" అంటూ రివ్వున వచ్చేడు గోవిందం.

అవాక్కయిపోయేం !

"ఏవయ్యింది !" తాపీగా అడిగేడు పానకాలు.

గోవిందం కేకలేస్తున్నాడు. మధ్య మధ్య భోరున ఏడుస్తున్నాడు.

"పళ్ళూడదంతాను వెధవా ! ఏడ్చయినా చెప్పు. చెప్పయినా ఏడు" అన్నాడు పానకాలు.

"చేసిందిచాలక పళ్ళూడదంతావా ? ఏదీ తన్ను....యీ....యీ." పళ్ళు చూపించేడు గోవిందం.

"చెప్పు గోవిందం. ఏవయ్యింది ?" అనునయంగా అడిగేను.

"చూడగానే మూర్ఛపోయేను" అంటూ భోరున ఏడ్చేడు వాడు.

"నువ్వే అన్నావుగా పాపం. మూర్ఛపోవాలని" అన్నాడు పానకాలు.

గోవిందం చర్రున లేవబోయేడు. "ఏం జరిగిందో చెప్పరా" అని హనుమంతు వాడి భుజం పట్టుకుని ఆపేడు.

వాడు ఘొల్లు మన్నాడు—

"అర్థమై చావనంత నత్తిరా బాబూ !"

మేమంతా ఖస్సున వేళ్ళు కొరుక్కుని ఆ బాధ భరించలేక గిలగిల్లాడిపోయేం !

### గుండె

పొడుగాటి గోళ్ళతో
బెతిక లూడదీస్తారు
పెళ్ళలు పెళ్ళలు రాలుస్తారు.
మొండిగానో బోసిగానో
చినిగిన చొక్కాలాగానో
గుండె అలానే వుంటుంది.
పూలు పీకేస్తారు
కాయలు రాల్చేస్తారు
కొమ్మలు నరికేస్తారు
కానీ —
ఇగుర్లు పెట్టే గుండె ముందు
కొండ బలాదూర్ —
కనపడకండా ఆకాశంలో కెగిరే
గుండెముందు
పక్షి దిగదుడుపు —
గాలీ నీరూ మంటా
పుట్టి ప్రవర్థమానమయ్యే
గుండె
బెరడు నూడబెరగ్గలరేమో కానీ
లోన ప్రవహించె ప్రాణస్పందనల్ని
ఏ చేతి వేళ్ళూ తాకలేవు.

—కె. శివారెడ్డి

# అంకితం



అయిదు వందల పేజీల నవల రాయడం పూర్తిచేసిన పెళ్ళాం బద్ధకంగా ఒళ్ళు విరుచుకొంది. వారం రోజులు రాత్రింబగళ్ళు కూర్చొని రాసిన ఆ బొత్తి కాగితాల్ని మురిపెంగా చూసుకొంది. మొదటి వాక్యంనుంచి చివరి వాక్యందాకా మొగుళ్లపెళ్లాల్ని పెటే బాధల్తో నిండిఉన్న ఆ నవల చూసి చిన్నగా నవ్వుకొంది.

ఇప్పుడు చూడాలి ఈయనగారు ఈ నవల చదివి ఏమంటారో ! అందులో ప్రతి

**అవధానుల విజయలక్ష్మి**

వాక్యం తనగురించేనని తెలుసుగా ! పత్రిక్కి పంపించవద్దంటాడా ? తేరగా వెయ్యిరూపాయలు వస్తుంటే వద్దంటాడా ?

కాని పంపిస్తే తనగుట్టు అందరికీ బట్టబయలై పోదూ ! లేకపోతే నెలకో నవలైనా రాయకపోతే వచ్చి మంచి నీళ్ళయినా ముట్టుకోనియ్యడా ! ఇంతటితో ఈ బాధ తప్పుతుంది.

ఆలోచనలో మునిగిపోయిన పెళ్ళాం